తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం, 12.04.2024

పేజీలు : 08

Follow :




## దళిత, బడుగుల ఆశాజ్యోతి

### జ్యోతిరావు పూలెకి ఎంపీ బండి సంజయ్ ఘన నివాళులు

అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఏ సమాజమైతే చదువుప రంగా, ఆర్దికంగా ఎదుగుతుందే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించి తుది శ్వాస విడిచేదాకా పేదల జీవితాల్లో విజ్ఞాన జ్యోతులు నింపిన మహనీయు డన్నారు. అయితే గత బీఆ ర్ఎస్ ప్రభుత్వంతోపాటు నేటి కాంగ్రెస్ పాలకులు సైతం కాంగ్రెస్ కు తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. మహా త్మా జ్యతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్ గురువారం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవితో కలిసి కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీ సమీపంలోని పూలె విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

- కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):



## జీవన గమనాన్ని నేర్పే రమజాన్

### దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడుకోవాలి : ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్

జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసం లో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని ప్రముఖ ఇస్లామియ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశాన్ని రక్షించుకునేందుకు సెక్యులర్ వాదులకు ఓటేయాలన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

- కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడి అరెస్టు

### మిగతా వారినీ త్వరలోనే పట్టుకుంటాం
### వివరాలు వెల్లడించిన ఏసీపీ శ్రీనివాస్

హుజూరాబాద్(జనంసాక్షి):గత నెల 18న ఏటీఎం దొంగతనానికి పాల్పడిన దొంగల ముఠాలోని ఓ నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసినట్లు హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ తెలిపారు.గురువారం హుజూరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు చూపుతూ ఏటిఎం దొంగతానికి సంబం ధించిన వివరాలను ఏ సి పి శ్రీనివాస్ జీ వెల్లడించారు. గత నెల 18న ఉత్తర ప్రదేశ్, హర్యానా రాష్ట్రానికి చెందిన ఆరుగురు ముఠాగా ఏర్పడి ఒక కంటైనర్ లో ప్రయాణం చేస్తూ హుజూరాబాద్ పట్టణంలో రాత్రి ఓ మోటర్ సైకిల్, కారును ఎత్తుకెళ్తూ కోర్టు వద్ద గల ఏటిఎం దగ్గర రెక్కీ నిర్వహించారని తెలిపారు. దొంగల ముఠాలోని గ్యాస్ వెల్డింగ్ పని చేసే ఓ వ్యక్తి ఏటిఎంలోకి చొరబడి మిషన్ ను ధ్వంసం చేసి అందులో ఉన్న 8 లక్షల 64 వేల రూపాయలను ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు. దొంగలించిన ద్విచక్ర వాహనం, కారును ఒక చోట వదిలేసి ఏటిఎంలో దొంగలించిన సొమ్ము తో ఉడాయించినట్లు తెలిపారు. మిగతా 2లో..



## 'కోత'లపై కొరడా

### 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులు సీజ్

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ప్రసూతి గదులను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2023-24 సంవత్సరంలో 100 శాతం ప్రసవాలు సిజేరియన్ ఆపరేషన్ల ద్వారా మాత్రమే నిర్వహించిన 3 ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లేబర్ రూంలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ద్వారా సీజ్ చేసినట్లు తెలిపారు. వాటిలో వేములవాడలోని అమృత మిగతా 2లో..



## 'మురుగు'ను వదిలిస్తున్నారు



రానున్న వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించడానికి వీలుగా పెద్ద కాలువల్లో పూడిక తీత కార్యక్రమానికి రామగుండం నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది.మల్లికార్జున్‌నగర్‌లో పెద్ద మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. వర్షాలు ప్రారంభమయ్యే లోపు నగరంలోని పెద్ద కాలువన్నిటిలో పూడిక తొలగింపు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు కమీషనర్ తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం వలన నీరు నిలిచి వర్షా కాలంలో పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు.

- గోదావరిఖని(జనంసాక్షి)

## పరిహారం చెల్లించాకే పనులు మొదలుపెట్టండి

### సింగరేణి ఓబి పనులను
### అడ్డుకున్న లద్నాపూర్ భూ నిర్వాసితులు

**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి - 2 లద్నాపూర్ గ్రామంలోని 283 మంది భూ నిర్వాసితులు తమకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వకుండా సింగరేణి ఇబ్బంది పెడుతూ తమ ఊరు దేవత అయిన మదన పోచమ్మ తల్లి గుడి దగ్గర సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి కోసం క్వారీ తీస్తూ గుడి దగ్గర చేస్తున్న పనులను తమకు రావలసిన ఆర్ అండ్ మిగతా 2లో..



# మహాత్మా జ్యోతిబా పూలేకు ఘనంగా నివాళులు





**మంథనిలో..**
మహాత్మా జ్యోతిబా పూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు.

**వేములవాడలో..**
జ్యోతిరావ్ పూలే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం ఆ మహనీయుని ఆలోచనలు, ఆశయాలు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు... మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పుల్కం రాజు, కనికరపు రాకేష్,కృష్ణ, ముకుంద రెడ్డి, బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లిలో**
మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, పెద్దపల్లి మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొలిపాక సంపత్, కొలిపాక చిరంజీవి, గౌడ సంఘం అధ్యక్షులు తూడూరి చంద్రమౌళి, పద్మశాలి సంఘం నాయకులు వేముల రాజేశం, పిట్ట శ్రీను, రజక సంఘం నాయకులు రాజేశం, యాదవ సంఘం నాయకులు రాజం రాజయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీకాం త్ గౌడ్, నాయకులు బి. శ్రీకాంత్, పి. సునీల్, పి. య శ్వంత్, బి. సాయి కృష్ణ, పి.హరినాథ్, డి. వంశీ, ఆర్. కార్తీక్, ఎన్.సాయిరాం, ఆర్. రామచంద్రం, టి. సిద్ధు, పి. శ్రీకర్, డి ఆదర్శ్, జి. అభిరామ్, కే. ఆదిత్య పాల్గొన్నారు.

**గోదావరిఖనిలో..**
అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు పులే జయంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక భాస్కరరావు భవన్లో ఘనంగా నివాళులు అర్పించి సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ ,ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కే స్వామి,ఏఐటీయూసీ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు టి.రమేష్ కుమార్, మార్కా పురి సూర్య,రేణికుంట్ల ప్రితం, ఎర్రల రాజయ్య , బి.కనకయ్య,సిరిసిల్ల మల్లేష్,చిలుముల రాజయ్య,కల్వల జగన్, సంకె అశోక్, గుంపుల కుమారస్వామి,సంగి సమ్మయ్య, లక్మి నారాయణ, నాని ,రొంటాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అసమానతలు ఆధిపత్యవాదంపై పోరాటం చేసిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కవి, రచయిత ఏలేశ్వరం వెంకటేశ్ అన్నారు.జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా స్నేహ సాహితీ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారుయాదవ్‌రాజు డానారాయణ, రమేష్, అందె సదానందం, దామెర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో...**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ తొర్రికొండ శ్రీనివాస్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మున్సిపల్ ముందుగల డివైడర్ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సంకెనపల్లి లక్ష్మణ్, మంద శ్రీనివాస్ గౌడ్, చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శి మంతని రమేష్, సహాయ కార్యదర్శులు కన్నూరి ప్రభాకర్, హకిం, మేకల శ్రీకాంత్, కల్లేపల్లి దేవేందర్, మెరుగు యాదగిరి, కోశాధికారి బోయిన వినోద్, దాసోహం గోపికృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ నూతన అధ్యక్షునిగా తొర్రి కొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సంకనపల్లి లక్ష్మణ్ మంద శ్రీనివాస్ గౌడ్ చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శిగా న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శిగా మంథని రమేష్, సహాయ కార్యదర్శిలుగా ఎంఏ హకీం కన్నూరి ప్రభాకర్ మెరుగు యాదగిరి కల్లేపల్లి దేవేందర్ మేకల శ్రీకాంత్, కోశాధికారిగా బోయిని వినోద్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దాసోహం గోపికృష్ణ బోయిన ముత్యాలు నిట్టూరి శ్రీనివాస్ కోట శ్రీనివాస్ గరిగే శ్రీనివాస్ నాగరాజు సత్తయ్య తదితరులు ఎన్నికయ్యారు







## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడి అరెస్టు

సొంత ఊర్లకు వెళ్ళి డబ్బును పంచుకున్నట్లు ఏసీపీ తెలిపారు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకొని పోలీసుల బృందం సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తుండగా అనుమానస్పందంగా తిరుగుతున్న కంటైనర్ డ్రైవర్ ను పట్టుకొని విచారించగా దొంగతనం చేసిన తీరు బయటపడిందన్నారు. డ్రైవర్ వద్ద ఉన్న 64వేల రూపాయలతో పాటు దొగలించడానికి ఉపయోగించిన కంటైనర్ ను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరుస్తామని ఏసీపీ తెలిపారు. మిగతా నింధితులను కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ బొల్లం రమేష్, ఎస్సై సాంబయ్యగౌడ్, హెడ్ కా నిస్టేబుళ్ళు మోహన్, సంపత్, విష్ణువర్ధన్, రాజేశ్వర్, కానిస్టేబుల్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## 'కోత'లపై కొరడా

నర్సింగ్ హోమ్,వాసుదేవ ఆసుపత్రి,సిరిసిల్ల లోని సరయు ఆసుపత్రుల లోని ప్రసూతి గదులను సీజ్ చేశామన్నారు.ఆస్పత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని, ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆసుపత్రులలో ఎటువంటి ప్రసవాలు నిర్వహించడానికి వీలులేదని, సదరు ఆసుపత్రులలో ప్రసవాలు జరగవని అయన అన్నారు.

## పరిహారం చెల్లించాకే పనులు

ఆర్ ప్యాకేజీ ఇచ్చిన తర్వాతనే పనులు మొదలు పెట్టుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ గురువారం సింగరేణి వాహనాలను నిలిపివేసి ఓబి పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న సింగరేణి అధికారులు, పోలీస్ అధికారులు వచ్చి గ్రామస్తులతో మాట్లాడి, గ్రామస్తుల న్యాయమైన 283 మంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తమ న్యాయమైన డిమాండ్ ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ వచ్చేవరకు ఎటువంటి పనులు గుడి పరిసరాల్లో చేనివ్వమని తెలపడంతో కొద్దిసేపు చర్చలు అనంతరం గుడి పరిసరాల్లో ఎటువంటి పనులు చేయని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. సింగరేణి కోసం తమ భూములను ఇండ్లను సర్వం కోల్పోయి అన్ని ఆధారాలు కలిగిన తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా ఇబ్బంది గురి చేస్తున్న సింగరేణి అధికారులను యాజమాన్యాన్ని సింగరేణి ఉత్పత్తి జరగకుండా అడ్డుకుంటామని తమకు ప్యాకేజ్ వచ్చేంతవరకు ఎటువంటి పనులు జరగనివ్వమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న ఆరేపల్లి జితేందర్ ను పరామర్శించిన గాజుల రాజమల్లు.

**సుల్తానాబాద్, 11(జనంసాక్షి):**
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆరేపల్లి అనారోగ్యంతో ఉండడంతో, గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు జితేందర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తన అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.



## ఇసుక క్వారీ అనుమతి రద్దు చేయాలని కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం.

**నేటికీ ఆరవ రోజు**

**సుల్తానాబాద్(జనంసాక్షి):** ఇసుక క్వారీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గట్టేపల్లి గ్రామంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఆరవ రోజు లో భాగంగా దీక్ష శిబిరాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు సందర్శించి దీక్షా శిబిరం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయక్ దామోదర్ రావు ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్ మాజీ సర్పంచ్ కోడి కనకయ్య రాజమౌళి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇసుక క్వారీ అనుమతులను రద్దు చేసేంతవరకు తమ యొక్క ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇసుక క్వారీల అనుమతి విచ్చలవిడిగా ఇవ్వడంతో భూగర్భ జలాలు తగ్గిపోయి సాగునీరు తోపాటు త్రాగునీరు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి గట్టిపల్లి మానేరు వాగు ఇసుక క్వారీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వం పెద్దపల్లి



## మిస్సింగ్ సెల్ ఫోన్‌ను బాధితునికి అప్పగించిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (జనంసాక్షి) : సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ యాప్ ద్వారా రెండు నెలల క్రితం మిస్సింగైన సెల్ ఫోన్‌ను ఎల్లారెడ్డిపేట మండల ఎస్ రమాకాంత్ గుర్తించి గురువారం బాధితునికి సెల్ ఫోన్‌ను అందించారు. అల్మాస్‌పూర్ గ్రామానికి చెందిన ఉచ్చిడి పవన్ ఫిబ్రవరి 21న పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన సెల్ ఫోన్ అల్మాస్‌పూర్ గ్రామంలో పోయిందని ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు మేరకు అతని సెల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ద్వారా సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ యాప్‌లో అప్లోడ్ చేయగా, అట్టి సెల్‌ఫోన్ దొరికిన వ్యక్తిని గుర్తించి సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని తిరిగి ఫిర్యాదికి సెల్ ఫోన్ అప్పగించడం జరిగిందని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఇకనుండి ఎవ్వరి సెల్‌ఫోన్ మిస్సింగ్ అయ్యినచో వారు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన, ఈ యాప్ ద్వారా అప్లోడ్ చేసుకున్న వారి సెల్ ఫోన్ త్వరగా గుర్తించడానికి అవకాశం ఉందని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## వన్యప్రాణి (దుప్పి)నీ చంపిన వారిని పట్టుకున్న ఖని టూటౌన్ పోలీసులు



యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) : 19వ డివిజన్ న్యూ మారేడుపాక గ్రామం నందు కొందరు వ్యక్తులు వన్యప్రాణి అయిన దుప్పిని చంపి మాంసము విక్రయిస్తున్నారని పక్కా సమాచారం మేరకు గోదావరిఖని టూ టౌన్ సిఐ బి. రవీందర్, ఎస్సై సనత్ కుమార్ వెళ్లి ముగ్గురు వ్యక్తులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూమారేడుపాక ఓ ఇంటిలో దుప్పి సంహరించి మాంసంను విక్రయిస్తున్నారని తెలిపారు. దుప్పి మాంసాన్ని విక్రయిస్తున్న లోకిని మల్లేష్, గంట మోహన్, బండారి సురేందర్‌లను ఆదుపులోకి తీసుకుని దుప్పి మాంసాన్ని స్వాధీనపరుచుకోవడం జరిగిందన్నారు. ఆనంతరం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి తెలిపి దుప్పి మాంసంతో ముగ్గురిని వారికి అప్పగించినట్లు సీఐ తెలిపారు.







# ఊరూరా ఘనంగా రమజాన్ వేడుకలు

**ముస్తాబాద్‌లో..**
మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సాదుల్ పప్పా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అన్వర్, ఎండి జాంగిర్ భాయ్, ఎండి మునాఫ్, ముక్తార్ ముస్లిం సోదరులునాయకులు తలారి నరసిం హుల పాల్గొన్నారు

**వీణవంకలో..**
వీణవంక మండల ముస్లిం సోదర సోదరీ మణులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ఒడితల ప్రణవ్ బాబు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిలిపారు.నెల రోజుల పాటు కఠోరమైన పవిత్ర రంజాన్ ఉపవాసాలతో అల్లా దీవెనలు పొంది మండల ముస్లింలు సోదర సోదరీ మణులతో పాటు మండల సుభిక్షంగా ఉండాలని వారు ఆక్షించారు.

**చందుర్తిలో..**
మండలంలో గురువారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారు. ఎంపీటీసీలు మేకల గణేష్, పులి రేణుక సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మైనార్టీ నాయకులు రహీం, ఖాదర్, మోసిన్,సలీం, తదితరులు పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో..**
పవిత్ర రంజాన్ పండుగ(ఈద్-ఉల్-ఫితర్) ను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ కాంగ్రెస్ పార్టీ నేతలు అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ ఉట్ల వరప్రసాద్ శ్రీగిరి శ్రీనివాస్ అమీర్ శెట్టి రాజలింగం తిరుపతి పల్ల సురేష్ అనుమాల బాపూరావు తదితరులు ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు మసీదులలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. అల్లా దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

**హుజూరాబాద్‌లో..**
పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం పవిత్ర రంజాన వేడుకలను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలో
ఈద్గా లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులను అప్యాయంగా పలుకరిస్తూ ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దాన ధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్థనలతో ధార్మిక చింతన, ఐకమత్యం రంజాన్ పండుగ మానవళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారుకాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక శంకర్, సొల్లు బాబు, తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, యేముల పుష్పలత, సొల్లు సునిత. కాజీపేట శ్రీనివాస్, బండారి సదానందం, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

**మంథనిలో..**
హైదరాబాద్ లో రంజాన్ పర్వదిన సందర్భంగా మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో రంజాన్ వేడుకలలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు పాల్గొని షబ్బీర్ అలీ ఇతర ముస్లిం సోదరులకు రంజాన్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

**మల్లాపూర్‌లో..**
పవిత్ర మైన రంజాన్ వేడుకల్లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పాల్గొన్నారు. కొత్త ధాంరాజ్ పల్లి గ్రామం లో తన అభిమాని మహమ్మద్ అన్వర్ ఇంట్లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల. చిన్నా రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త. నారాయణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన గోవర్ధన్, ఎనేడ్ల రాంరెడ్డి,మామిడి రాజ శేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్,మహబూబ్ ఖాన్,లోక ప్రతాప్,మహేష్,కాటిపెల్లి రాజేందర్,ఏలేటి లింగా రెడ్డి,శ్రీధర్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

**వీణవంకలో..**
వీణవంక మండల కేంద్రంతోపాటు చల్లూరు గ్రామంలో ముస్లిం సోదరులు గురువారం ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను మండల ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మౌలానా సర్వరాజ్ అహ్మద్.మజీద్ కమిటీ సదర్ మహమ్మద్ అమినోద్దీన్. మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ హమీద్.మత పెద్దలు మొహమ్మద్ నసీరుద్దీన్.షేక్ మజార్ అహ్మద్.సయ్యద్ కలీముద్దీన్. మొహమ్మద్ రియాజుద్దీన్.మొహమ్మద్ గౌస్ ఖాన్. మొహమ్మద్ నవాజుద్దీన్. అబ్దుల్ కరీం. సాజిద్.ఆరిఫ్ అహ్మద్. ఆబిద్ అహ్మద్. సహిల అహ్మద్.ఎండి ముస్తాఖ్ ఖాన్.సాహెబ్ హుస్సేన్.అఫ్రోజ్.సుభాని నిజామోద్దీన్. మొయిజుద్దీన్.లక్సర్ బేగ్ .చల్లూరు మత పెద్దలు.మహమ్మద్ కలాం పాషా. నసీరుద్దీన్.పసియోద్దీన్ .షరీఫ్. మునీరుద్దీన్.జాఫర్.మొసిన్.మతిన్.అఖిల్. నాఖీ. షఫీ.ఖాదర్ ఆఫ్సర్ తో పాటు నర్సింగాపూర్ పెద్దలు మహిబెలి. ఖాజామియా.రఫీ. ఎండి రజాక్. బందేలి. అన్వర్ ఆయా తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో..**
జమ్మికుంట మండలంలోని బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది పైగా ముస్లింలు గురువారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి , సయ్యద్ సమీర్ , ఈద్గా ఒదర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ , దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్? జలీల్ తదితరులు పాల్గొన్నారు.

**గోదావరిఖనిలో..**
రంజాన్ పండుగ సందర్భంగా గోదావరిఖనిలో టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలపడంతో పాటు రాబోయేటువంటి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని..నన్ను ఎంపీగా గెలిపించాలని కోరారు.

**వేములవాడలో..**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనల అనంతరం, ముస్లిం సోదరులను ఆత్మీయ అలింగణం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేములవాడ పట్టణంలో జరిగే పండుగలు అన్ని కూడా మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలిచేలా హిందూ ముస్లిం భాయి భాయి అనేలా నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లిలో...**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా ఆవరణలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఉనుగొండ శ్రీధర్ పటేల్, భూషణవెన సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాండూరు శ్రీమాన్, ఉప్పు రాజు, ఎరుకల రమేష్, పైడ రవి, బొడ్డుపల్లి శ్రీనివాస్, దోడ్డుపల్లి జగదీష్, ఆరే సంతోష్, ఆర్కుటి సంతోష్, రమేష్, కొమ్ము శ్రీనివాస్, గన్నమనేని తిరుపతి రావు, సర్వర్, దేవరకొండ రాజు, అమీరిశెట్టి సతీష్, రవి, గంగుల వెంకటేష్, నీల సజయ్, అస్లాం, నదీం, అబ్బు , మైనారిటీ మత పెద్దలు, ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జూలపల్లి మండల పరిధిలోని ముస్లిం సమాజానికి రఘువీర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరిమనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారుమున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నాజ్మిన్ సుల్తానా - మోబిన్, మహిళా నాయకురాలు దాసరి ఉష,పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ లు పస్తేమ్ హనుమంతు,వార్త శ్రీధర్, బెక్కం ప్రశాంత్,నాయకులు సలెంద్ర రాములుబీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులున్నారు.

**ఎల్లారెడ్డిపేటలో..**
ఎల్లారెడ్డిపేట మండలంలో ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు .బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, నాయకులు అందె సుభాష్, ఎలందుల నర్సింలు, కొడిమోజు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గీరిధర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.













## కరీంనగర్ పార్లమెంట్ సమావేశంలో పాల్గొన్న అడ్లూరి శ్రీనివాస్



**బోధన్ (జనంసాక్షి) :** గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ సమావేశంలో కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ పాల్గొని తో పాటు ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడం జరిగింది.

## భాజపా సమావేశంలో పైసల గోల్‌మాల్

**బిచ్కుంద, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ఇటీవలే జుక్కల్ నియోజకవర్గ పరిధిలో భాజపా బైక్ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా భాజపా కార్యకర్తలకు నాయకులకు మోసం జరిగిందని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీలో వచ్చిన కార్యకర్తలకు నాయకులకు కేవలం తమకు ఎండలో తిప్పుకున్నారని ఆ తర్వాత మద్నూర్ మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కనీస సౌకర్యాలు చేపట్టలేదని వాపోయారు. ర్యాలీ సందర్భంగా మార్గ మధ్యమంలో అడిగేవారు లేక ఇబ్బంది పడ్డామని పేర్కొన్నారు. అదేవిధంగా బిచ్కుంద మండలకేంద్రంలో గల ఓ భాజపా కార్యకర్తకు నిర్వహించడానికి ఎంపీ అభ్యర్థి ఓ మనిషి డబ్బులు అప్పగించగా అతను మాత్రం ఇచ్చిన దాంట్లో ర్యాలీలో పాల్గొన్న వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఈ విషయమై సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు సదరు ఆ యువకిడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ఆర్మూర్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.గురువారం ఆర్మూర్ పట్టణ కేంద్రలలోని ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, వైస్ చైర్మన్ షేక్ మున్నతో కలిసి ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు అత్యంత పవిత్రంగా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన అనంతరం పవిత్ర రంజాన్ వేడుకల్లో పాల్గొంటారన్నారు.నియోజక వర్గ పరిధిలోని ప్రజలను అల్లా చల్లగా చూసి సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నామన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ నాయకులు స్వాతి సింగ్ బబ్లు, మర్కజ్ కమిటీ సభ్యులు,కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాజేశ్వర్ రెడ్డి



**ఆర్మూర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ మైనారిటీ సోదరులకు బిఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి రాజేశ్వర్ రెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రంజాన్ బక్రీద్ పండుగలకు సొంత నిధులతో ఏర్పాటు చేసే వారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మైనారిటీలకు ఫంక్షన్ హాల్ లను పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన విషయం గుర్తు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల సుధాకర్, అల్జాపూర్ మహేందర్, సుంకరి రవి, శ్యామ్ ,మీరా శ్రావణ్, ఎస్సీ సెల్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జన్నపల్లి రంజిత్, ఆర్మూర్ యువజన కమిటీ అధ్యక్షులు పృథ్వీరాజ్ ,ఆర్మూరు మండల యువజన కమిటీ అధ్యక్షులు క్రాంతి కుమార్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండిని కలిసిన రాజాపూర్ గ్రామస్తులు



**రామగిరి (జనంసాక్షి) :**

ఆర్‌జి-3 ఏరియా సింగరేణి ఉపరితల గని ఓసిపి -2 వలన రాజాపూర్ గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను సింగరేణి సీఎండి బలరాం నాయక్ దృష్టి కి తీసుకువెళ్ళినట్టు రాజాపూర్ గ్రామ రైతులు ,గ్రామ పెద్దలు పేర్కొన్నారు. తమ గ్రామానికి ఉపరితల గని కూతవేటు దూరంలో ఉన్నదని తమ గ్రామం ఉపరితల గని లో నిర్వహించే బ్లాస్టింగుల వలన దుమ్ము,ధూళి ఇళ్ళలోకి చేరి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదని గ్రామస్థులు సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కు తెలియజేసారు. రాజాపూర్ గ్రామం లో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అలాగే గ్రామం లో గ్రామం నీటి కాలుష్యం, గాలి కాలుష్యం జరగడమే కాకుండా సింగరేణి సంస్థ లో ఉపయోగించే భారీ వాహనాల శబ్దాలతో గ్రామ ప్రజలు నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొన్నదని సీఎండికి విన్నవించుకొన్నారు. ఐటి,పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకువెళ్ళగా సీఎండిని కలిసి నేరుగా తమ ఇబ్బందులను చెప్పేందుకు అవకాశం కల్పించారన్నారు. ఇదిలా ఉండగా గ్రామం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని ఇది చాలదన్నట్లు సింగరేణి సంస్థ మరోమారు 88.20 ఎకరాల భూసేకరణకై నోటిఫికేషన్ జారీ చేసిందని దాని వలన గ్రామం భవిష్యత్తు లో పెను ప్రమాదానికి లోనుకానున్నదని భావించి రైతులు గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు. ఒకవేళ భూసేకరణ అనివార్యమైన పక్షంలో తమ భూములతో పాటుగా తమ గ్రామం లోని గృహాలను సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమకు పునరావాసం కల్పించాలన్నారు. తమ సమస్యలను నేరుగా విన్న సీఎండీ బలరాం నాయక్ స్పందిస్తూ.. తాను సింగరేణి జీఎం ఇతర సింగరేణి ఎస్టేట్ అధికారులతో కలిసి రాజాపూర్ గ్రామం గురించి చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపిపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్, పౌరసమాచార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగం రాజయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లేల కొమురయ్య,కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, పుల్లెల సతీష్, మాటేటి రవి, కాశేటి తిరుపతి,పాశం కొమురయ్య ఛోటేమియా,నూనేటి రమేష్, కన్నూరి లింగయ్య, పర్వతాలు, కన్నూరి రాజయ్య, నూనేటి లింగయ్య,కాదాసి రమేశ్, రైతులు ఉగ్గె రాజబాబు,పుల్లెల సదానందం పాల్గొన్నారు.

## బోధన్‌లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి



**బోధన్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలోని అణగారిన వర్గాల వారికి ఎంతో కృషి చేయడం జరిగిందని, స్త్రీల ఉద్ధరణ కోసం కూడా ఆయన కృషి చేశారన్నారు. ఆయన భార్యతో కలిసి బాలికల కోసము 1848లో పాఠశాలలకు ప్రారంభించడం జరిగిందని, బ్రహ్మణీయ వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరి అనే పుస్తకాన్ని రాశారన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావం చూపినటువంటి నాయకులలో మహాత్మ జ్యోతిబాపూలే ఒకరని, చత్రపతి శివాజీ మహారాజ్ గారి చరిత్రను మన సమాజానికి తెలియజేసిన వ్యక్తి, వితంతు పునర్వివాహాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంబ్లీ విట్టల్, మల్లమారి మల్లికార్జున్, వ్యాపారే గంగాధర్, ఏషాల గంగాధర్, ప్రసాద్, ప్రకాష్, మాధవరావు, కృష్ణ, అంతేశ్వర్, విజయ్, రామా గౌడ్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాదీపం మహాత్మా జ్యోతిబాపూలే...



**బోధన్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** సాలూర మండల కేంద్రంలోని లైబ్రరీ వద్ద గురువారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళు లర్పించారు. మహాత్మ జ్యోతిబాపూలే అణగారిన వర్గాలకు ఆశాదీపమై సంఘవికాసానికి కృషి చేశారని పీఆర్టియూ జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్తెపు శంకర్ ,బుద్దె రాజేశ్వర్ మాట్లాడుతూ, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. దాంతోపాటు మహిళోద్ధారణకు కృషిచేసి, బాలిక విద్యను ప్రోత్సహించారని అన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఆయన బాలికల కోసం 1948లో పూణేలో మొదటి పాఠశాలను స్థాపించారని అన్నారు. అంతే కాకుండా 1873 సెప్టెంబర్ లో తన అనుచరులతో కలిసి అణగారిన కులాల ప్రజలకు సమన హక్కులను అందించడానికి ఆయన సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని అన్నారు. ఇలా సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ రాజా గౌడ్, గ్రామ పెద్దలు కేజీ గంగారాం, గాండ్ల రాజేశ్వర్, అల్లె రమేష్, భుయన్ సురేష్, స్వామి గౌడ్, సింగడి పాండు, కన్నె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో ఘనంగా రంజాన్ వేడుకలు



**బిచ్కుంద, ఏప్రిల్11 (జనంసాక్షి) :** జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలకేంద్రంలో మరియు జుక్కల్ మండల కేంద్రంలోని గుండూర్ రోడ్డు వద్ద రంజాన్ పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈద్గాలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముస్లింల ప్రత్యేక ప్రార్థనలో గురువారం నాడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్నెలే మాట్లాడుతూ నెల రోజుల పాటు ఉపవాస్య దీక్షలు చేసి చంద్రుని వంక చూసి ఉప వాస దీక్షలు వదిలేసి రంజాన్ పండుగను భందు మిత్రులతో కలిసి ఊద్గాలవద్ద ప్రార్థనలు చేసి ఘణంగా నిర్వహిస్తారు. పవిత్ర పండుగ రోజు అంగరు అన్నదమ్ముల్లా మెలగాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలే తో పాటు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వినోద్, ఎస్ఎఫ్ఐ మండల అద్యక్షుడు అఫ్రోజ్ బిచ్కుంద ఈద్గాలో ఖాన్ సాబ్, అసద్ అలీ, హాఫీజ్ మోసిన్, పాషా సేట్, అహ్మద్, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పూలే ప్రతి కదలిక ఒక సామాజిక విప్లవమే

## మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్

**కమ్మర్పల్లి,ఏప్రిల్11 (జనంసాక్షి)** మహాత్మ జ్యోతిబా పూలే ప్రతి కదలిక ఒక సామాజిక విప్లవమే అనీ కమ్మర్పల్లి మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్ గుర్తుచేశారు. గురువారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే జయంతి వేడుకలను మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీల విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. మొదటిసారిగా బాలికల విద్య కై పాఠశాలను ప్రారంభించి వారికి అక్షరాలు నేర్పి సమాజంలో వారికి విలువను తీసుకువచ్చిన వ్యక్తి పూలే అని అన్నారు.



బహుజనుల విద్య, ఉద్యోగుల రిజర్వేషన్ల కోసం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన యోధుడు పూలే నేటి యువత వీరి జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని వారి అడుగుజాడల్లో జీవనాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. అప్పుడే మహనీయులకు నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పాలేపు నర్సయ్య, కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్,పాలేపు చిన్న గంగారం సంఘం కార్యవర్గ సభ్యులు కిరణ్, నర్సయ్య, సన్నీ, దేవరాజ్, కుషల్, కృష్ణమూర్తి, గంగాధర్, వినయ్, శ్రీనివాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకు విద్యనే మూలం

## ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్

**ఆర్మూర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణ శివారులోని గాంధీ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం లో విద్యనే ప్రముఖ పాత్ర పోషిస్తుందని నమ్మిన మహాత్మ పూలే విద్యా ఉద్యమం కొనసాగించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్ముడని కొనియాడారు.స్త్రీవిద్యను, వితంతు వివాహాలను ప్రోత్సాహించి సమాజంలో విప్లవాత్మక మార్పును తెచ్చిన మహనీయుడు జ్యోతిబాపూలే అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. పాఠశాల పరిపాలన అధికారిని పద్మ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వల్లనే




స్త్రీ విద్య ఇంతగా అభివృద్ధి చెందిందని, వారి కృషి వల్లనే మనమందరం ఉద్యోగినులుగా మారామని, తన భార్యను కూడా చదివించి, భారత దేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి స్వపన్,ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**శంకరపట్నం, ఏప్రిల్ 11 (జనంసాక్షి):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శంకరపట్నం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలములోని కేశవపట్నం, మొలంగూర్, కరీంపేట్, ఎరడపల్లి, తాడికల్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో రంజాన్ పండగ పురస్కరించుకొని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రార్థన మందిరాల్లో ఉదయం ముస్లిం సోదరులు చేరుకొని మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపు



ఆలింగనం చేసుకొని ఒకరికొకరు సోదర భావాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మత గురువులు ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, మాజీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం శ్రీ రామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞం



**శంకరపట్నం, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** లోక కళ్యాణార్థం శ్రీ రామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞం కన్నుల పండుగ వలె అత్యంత భక్తిశ్రద్ధలతో ఆశ భక్తజనం హాజరై నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్



నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, కేశవపట్నం గ్రామంలో గల శ్రీ బ్రహ్మ విద్య ఆశ్రమంలో నిర్వహించిన జపకోటి యజ్ఞం కు వివిధ పీఠాలు ముఖ్యఅతిథిగా హాజరై జపకోటి యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ యజ్ఞా కార్యక్రమంలో భాగంగా గురువారం హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశ భక్తజనం అత్యంత భక్తిశ్రద్ధలతో హాజరై యజ్ఞంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గొడిశాల రాజ కొమురయ్య గౌడ్, శంకరపట్నం మండల రైస్ మిల్లర్స్ అధ్యక్షులు తనకు ప్రభాకర్, తణుకు సోదరులు తనకు ఓంకారం, తనకు సత్యనారాయణ, వ్యాపారస్తులు సోమేశ్వర్ మనోహర్, వంగ సత్యనారాయణతో పాటు శ్రీ బ్రహ్మ విద్య ఆశ్రమం సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే 197 జయంతి వేడుకలు



**ఆర్మూర్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిబాపూలే 197 జయంతిని ఆర్మూర్ లోని అన్ని దళిత,ప్రజా,వామపక్ష,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్,ఉపాధ్యక్షుడు శెట్ పల్లి నారాయణ,ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, సిపిఎం మండల్ కన్వీనర్ ఎల్లన్న,టీచర్ రాజన్న, సీనియర్ అంబేద్కర్ వాది అర్గుల్ సురేష్,దళిత ఐక్య సంఘటన ఆర్మూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జంగం అశోక్,ఎల్ టి కుమారులు హాజరై పూలే చిత్రపటానికి నీలి పూల నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ అంటరాని కులాల ప్రజలు అట్ట అడుగునా ఉన్న ప్రజలు విద్యను అందిపుచ్చుకోవాలని పూలే స్ఫూర్తితో సమ సమాజ నిర్మాణం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సయ్య, మాజీ అధ్యక్షులు చిలుక కిష్టయ్య, సుంకే శ్రీనివాస్ ,మేకల శ్రీనివాస్,మునారాబాద్ గంగారం, రాచర్ల సాయిరాం, అంబులెన్స్ రాజు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

## దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ పార్టీ



**ఏర్గట్ల (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, వారి అనుచరులను గురువారం రోజు బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ వారి నివాసంలో కాంగ్రెస్ కండువా వేసి సాధరంగ ఆహ్వానించారు. గత వారంలో మండలంలోని ముఖ్య నాయకులు గుమ్మిర్యాల్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి, వారి అనుచరులు అలాగే బుధవారం రోజు మండల జడ్పిటిసి గుల్లే రాజేశ్వర్ ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సున్నపు అంజయ్య వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చెరడం వల్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, జడ్పిటిసి గుల్లే రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సున్నపు అంజయ్య, జుంగల శ్రీనివాస్ , ఇరపట్నం నర్సయ్య,జుంగల లక్ష్మణ్, నాయుడు నడ్పి పోశెట్టి, జోగు చిన్నయ్య, పడిగెల ఇస్తర్ ఎట్టెం అరుణ్ , జుంగల పెద్ద గంగారం (బిగ్ బాస్) తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్‌లో పూలే జయంతి వేడుకలు

**సైదాపూర్ ఏప్రిల్ 11 (జనంసాక్షి ) :** మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో గురువారం రోజున మహాత్మా జ్యోతిరావు




పూలే 198వ, జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రేగుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాయిశెట్టి చంద్రయ్య, వస్తాదుల సదానందం, నెల్లి పోచయ్య, లంకసిరి రాజు, నీర్ల వెంకట్రాజ్యం, బొమ్మగాని రాజు, గోపగాని నవీన్, మొలుగూరి తిరుపతి, నెల్లి రాములు, గాదపాక అశోక్, జక్కోజు బిక్షపతి, గూల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంతం కోసం ప్రాణం త్యాగం చేసిన కుటుంబం దుద్దిల్ల కుటుంబం

## మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య

**రామగిరి (జనంసాక్షి) :** మంథని ప్రాంతం కోసం ప్రాణం త్యాగం చేసిన కుటుంబం దుద్దిల్ల కుటుంబం అని మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి



లావణ్య అన్నారు. గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మంథని ప్రాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత సైతం కేవలం దుద్దిళ్ల కుటుంబానిదేనని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబుపై, కాంగ్రెస్ పార్టీపై పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. పుట్ట మధు నువ్వు ఓడిపోతే బీసీ వాదం చచ్చినట్టా..?,బీసీ అంటే నువ్వు ఒక్కడివేనా..?, బీసీల్లో కూడా పెద్ద దొరవు నీవు.. అని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా అర్థరహిత, అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం

**మల్లాపూర్ (జనంసాక్షి) :** గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా ప్రధాన అర్చకులు ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు.



అభిషేకం, అలంకరణ, హోమం, కళ్యాణం,మహా అన్నదానం, ఉత్సవమూర్తుల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు , తాజా మాజీ సర్పంచ్ ధన రేకుల మల్లు సంతోష్ ,ఎంపీటీసీ మామిడి మంజుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.